విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

టీడీపీ హయాంలోనే బీసీల సంక్షేమం: దాట్ల

విశాలాంధ్ర - కాట్రేనికోన : తెలుగుదేశం పార్టీ మాత్రమే బీసీల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ముమ్మిడివరం టిడిపి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు పిలుపునిచ్చారు. ఆదివారం కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని వేట్లపాలెంలో ఇంటింటా తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు శీలం సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆ పార్టీకి పలువురు రాజీనామా చేసి తెలుగుదేశం, జనసేన, బీజేపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు) సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి దాట్ల పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి అభ్యర్థి దాట్లను స్థానికులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గుత్తుల సాయి, నాగిడి నాగేశ్వరరావు, నడింపల్లి సుబ్బరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూకుమ్మడి ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్న వైసీపీ

విశాలాంధ్ర - జగ్గంపేట : రాష్ట్రంలోని సహజ వనరులను దోచుకున్న వైసీపీ నాయకులు ఇప్పుడు ప్రజల స్థిరాస్తులను లాక్కుంటూ మూకుమ్మడి ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల ఆరోపించారు. నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నెహ్రూ మీడియాతో మాట్లాడుతూ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో బీసీ చేనేత కుటుంబానికి చెందిన పాలా సుబ్బారావు మూడెకరాల పొలాన్ని వైసీపీ నాయకులు లాక్కోవడంతో ఆ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందని అవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు రక్షణ లేని జగన్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మారిశెట్టి భద్రం, పోతుల మోహన్ రావు, పాండ్రంగి రాంబాబు, పాల్గొన్నారు.

జనసేనకు బ్రహ్మరథం

విశాలాంధ్ర - సీతానగరం: జనసేనకు అడుగు అడుగునా బ్రహ్మరథం పడుతున్నారు అని జనసేన నియోజకవర్గ నాయకులు తోట పవన్ కుమార్ అన్నారు. మండలంలోని పురుషోత్తపట్నం గ్రామంలో ఆదివారం జనసేన నాయకులు తోట పవన్ కుమార్, ప్రత్యూష దేవి ఆధ్వర్యంలో జనసేన ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ జనసేన ఎన్నికల ప్రచారంలో భాగంగా మహా పాదయాత్రను పురుషోత్తపట్నం గ్రామం నుండి ప్రారంభించామని అన్నారు. అయితే ప్రతి ఇంటి నుండి జనసేనకు పూర్తి మద్దతు లభిస్తూ ప్రజలు బ్రహ్మరథ పడుతున్నారని అన్నారు. బత్తుల బలరామకృష్ణ గారిని అఖండ మెజారిటీతో గెలిపించడం కోసం తమ ఓటు గాజు గ్లాసు పై వేస్తామని హామీ ఇస్తున్నారని అన్నారు. ఈ ప్రచారం చేస్తుంటే జనసేన విజయం సాధించడం ఖాయమని నిర్ధారించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టా వెంకటేశ్వరరావు, పి విజయ్ శంకర్, కతా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాయం చేసే చేతులే మిన్న

విశాలాంధ్ర - గోపాలపురం : ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని మండల మానవత సంస్థ చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు రాంబాబు తెలిపారు. ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధిగ్రస్తుల దినోత్సవం సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత గౌరవ రామచంద్రారెడ్డి సూచనల మేరకు, వేళ్ళ చింతల గూడెం గ్రామంలో క్షయ వ్యాధిగ్రస్తులకు, క్యాన్సర్ రోగులకు ఆపద ఆర్థికంగా విద్యలో ఇబ్బందులు పడుతున్న వారికి ఆపదలో, తమ వంతు ఆర్థిక సహాయం పౌష్టికాహారం అందించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే తమ సంస్థ యొక్క ప్రధాన ధ్యేయమన్నారు. విద్యా వైద్యం వంటి సేవలను అందిస్తుందని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ పప్పు సత్య కృష్ణారెడ్డి, ఈసీ మెంబర్ కుక్కల కీర్తి కుమార్, సభ్యులు సి ఆర్ పి కొయ్య నాగ రాజు, కవులూరు శేషారావు, జుత్తిగ సూర్య చంద్రం పోషకాహారంగా కోడిగుడ్లు, పళ్ళు, రైస్ బ్యాగ్స్ అందజేశారు.

వైసీపీ ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరిక

విశాలాంధ్ర-కొవ్వూరు: చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా వైకాపాను వీడి పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి తెలిపారు. ఆదివారం ఆమె కొవ్వూరులో మాట్లాడుతూ నీతి నిజాయితీపరుడైన ఎలిజ కాంగ్రెస్ పార్టీలో చేరటం శుభ పరిణామం అన్నారు. అధికార పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి రావడం పార్టీ పట్ల ప్రజలు కనబరుస్తున్న ఉత్సాహానికి నిదర్శనం అన్నారు. ఇటీవల అధికార పార్టీ ఎమ్మెల్యే కాంగ్రెస్లో చేరారు అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మరింతమంది ఎమ్మెల్యేలు రావడం తథ్యమని అరుణకుమారి పేర్కొన్నారు.

చర్చిలను సందర్శించిన ఎమ్మెల్యే తలారి

విశాలాంధ్ర-కొవ్వూరు: మట్టల ఆదివారం సందర్భంగా గోపాలపురం ఎమ్మెల్యే కొవ్వూరు వైకాపా అభ్యర్థి తలారి వెంకట్రావు ఆదివారం కొవ్వూరు మండలం ధర్మవరంలో పలు చర్చలను సందర్శించారు ఈ సందర్భంగా దైవ సేవకులు ఆయనను ఆశీర్వదించి రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాలని ప్రార్థన చేశారు ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న వైద్య ఉద్యోగులు

విశాలాంధ్ర - నల్లజర్ల: టీబీ అంతమే మా పంతం అని ప్రతిజ్ఞ చేసి మరీ పోరాడుతున్న నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి వైద్య ఉద్యోగులు ముగ్గురికి ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డులు దక్కించుకుని రికార్డు సృష్టించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను వైద్యాధికారి డాక్టర్ తెల్లం గంగాధరరావు ఆదివారం పత్రికల వారికి తెలియజేశారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేయడంలో తమ నల్లజర్ల వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు ఎప్పుడూ పోటీ పడి మరీ ముందు వరుసలో నిలుస్తుంటారన్నారు. అదే క్రమంలో క్షయ వ్యాధి నివారణ కార్యక్రమాల్లో సైతం తమ ఉద్యోగులు అత్యుత్తమ సేవలు అందిస్తున్నందుకు మూడు ఉత్తమ అవార్డులు అందుకున్నారన్నారని ఆసుపత్రి మరో వైద్యులు డాక్టర్ మహ్మద్ సిరాజ్ ఉద్దీన్ ఉద్యోగుల కృషిని అభినందించారు. నల్లజర్ల పి.హెచ్.సి పరిధిలోని నల్లజర్ల ఆరోగ్య కార్యకర్త తొర్లకుంట రత్నకుమారి, దూబచర్ల ఎం.ఎల్.హెచ్.పి షేక్ జరీనా, దూబచర్ల ఆశా కార్యకర్త తాడినాడ అనంతలక్ష్మి ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వి.వసుందర చేతుల మీదుగా ఆదివారం అవార్డులు అందుకున్నారు.

జనసేన నేత పితాని పయనం ఎటువైపు?

- ముమ్మిడివరం జనసేనలో నిస్తేజం
- టీడీపీలో కలవరం

విశాలాంధ్ర - కాట్రేనికోన : జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, ముమ్మిడివరం ఇంచార్జ్ పితాని బాలకృష్ణకు టికెట్ కేటాయించకపోవడంతో కొన్ని రోజులుగా ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. టిడిపి జనసేన బిజెపి కూటమి నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెబుతూనే ఆయన ప్రచారంలో ఎక్కడా కాన రావడం లేదు. ఆది నుంచి జనసేన పార్టీని నమ్ముకున్న బాలకృష్ణకు టిక్కెట్ ఇవ్వకుండా టిడిపి అభ్యర్థి దాట్ల సుబ్బరాజును ఏకపక్షంగా ప్రకటించడంతో ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. కనీసం తనను సంప్రదించకుండా జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ముమ్మిడివరంలో టిడిపి అభ్యర్థిని ప్రకటించారంటూ ఆయన ఆవేదన చెందుతున్నారు. ఒకరకంగా ఇది అవమానంగా భావించి కంట నీరు కూడా పెట్టుకున్నారు కూడా. 2019 ఎన్నికల్లో అప్పటి వైసిపి నేత జగన్ తనను పిలిచి టికెట్ ఇవ్వడం లేదని, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్సీ ఇస్తామని నచ్చ చెప్పారని, కనీసం నేడు కూటమి నాయకులు అటు వంటి ప్రయత్నాలు ఏమి చేయకపోవడం పట్ల బాలకృష్ణ తట్టుకోలేకపోతున్నారు. ఇది ముమ్మాటికి బాలకృష్ణను నయవంచనకు గురి చేశారని ఆయన సామాజిక వర్గంతోపాటు జన సైనికులు ఆవేదన చెందుతున్నారు. చివరగా బాలకృష్ణ రామచంద్రపురం టికెట్ అయినా ఇప్పించాలని ప్రాధేయపడగా అక్కడ మొండి చెయ్యే ఎదురయ్యింది. దీంతో మనస్థాపానికి గురైన బాలకృష్ణ మౌనం పాటిస్తూ ఒకరకంగా అలక పూనారనే చెప్పాలి. ఏ నిర్ణయం తీసుకోలేని నిస్సహాయులుగా మిగిలిపోయారనే చెప్పాలి. అందుకు నిదర్శనంగా జనసేన కార్యక్రమాలుకు, టిడిపి కూటమి ప్రచారానికి దూరంగా ఉంటూ ఎక్కడ పాల్గొనడం లేదు. కనీసం తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోయినా భవిష్యత్తులో కూటమి అధికారంలోకి వస్తే సముచిత స్థానం అయినా కల్పిస్తామని కూటమి అధినాయకులు ఖచ్చితమైన హామీ ఇవ్వాలని బాలకృష్ణ కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ముమ్మిడివరం నియోజవర్గంలో జనసేన పార్టీ క్యాడర్ అమోమయంలో పడింది. తన అభిప్రాయం చెప్పే వరకు ఎన్నికల ప్రచారంలో పాల్గొ నవద్దని చెప్పి చాలా రోజులైనా బాలకృష్ణ ఏ నిర్ణయం వెల్లడించకపోవడంతో జనసేన అభిమానులు, సైనికులుకు ఎటు వెళ్ళని పరిస్థితి ఎదురైంది. నియోజవర్గంలో వేళ్ళ మీద లెక్కించే కొందరు తప్ప జనసేన పార్టీ దూరంగా ఉండటం కూటమి తెలుగుదేశం అభ్యర్థి దాట్ల సుబ్బరాజు పరిస్థితి ఆందోళనలో పడింది. ఈ వివాద నేపథ్యంలో నియోజక వర్గంలోదాదాపు 40 వేలకు పైగా ఉన్న జనసేన పార్టీ ఓట్లు కూటమి అభ్యర్థి సుబ్బరాజుకు బదిలీ కాకుండా గండిపడే పరిస్థితులు నెలకొనడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. దీనికి తోడుగా బాలకృష్ణకు సీటు రాకపోవడంతో ఆయన సామాజిక వర్గం నియోజవర్గంలో గుర్రుగా ఉంది. ఈ నిర్ణయం తీసుకున్న కూటమి నాయకులు బీసీకు చెందిన తమ కులాన్ని తక్కువగా చూసి అవమానించటమేనని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ పార్టీలో ఉన్నా కులం అభ్యర్థికే ఓటు వేయాలని, లేకుంటే ఇండిపెండెంట్‌గా పోటీ పెడతామని ఇటీవల ముమ్మిడివరంలో జరిగిన శెట్టిబలిజ నాయకులు అంతర్గత సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది. అయితే గత ఎదురుదెబ్బలు ఫలితంగా పితాని బాలకృష్ణ ఇండిపెండెంట్‌గా పోటీ చేయడానికి ముందుకు రావడం లేదని తెలిసింది. జనసేన కూటమిలోనే కొనసాగుతూ పదవి సాధించాలని పట్టుదలతో ఉన్నారు. ఇదే అదనుగా వైసీపీ అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గెలుపు ధీమాతో ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. ఆయన అసమ్మతి వాదులను తన వైపు తిప్పుకోవడంలో సఫలీకృతులు అవుతున్నారనే చెప్పాలి. అసమ్మతి నేతగా ఉన్న పితాని బాలకృష్ణను వైసీపీ పార్టీలోకి తీసుకు వచ్చేందుకు ఆ పార్టీ అధినేతలు ఇప్పటికే రంగంలో దిగారు. జనసేన క్యాడర్ను కూటమి వైపు మళ్లించేందుకు టిడిపి అభ్యర్థి దాట్ల నానా తంటాలు పడుతున్నారు. ఇన్నాళ్లు బాలకృష్ణతో నడిచిన జనసేన క్యాడర్ ఎటు వెళ్ళాలో తెలియక అమ్మోమయంలో పడింది. తన కేడర్‌కు గతంలో నిర్వహించిన సమావేశంలో తన అభిప్రాయాన్ని చెబుతానని బాలకృష్ణ అన్నారని అయితే ఆయన నుండి ఎటువంటి చలనం లేదని కొంతమంది జన సైనికులు వాపోతున్నారు. సామాజిక వర్గంతో పాటు, ఇతర వర్గాల సానుభూతి జన సైనికులు మద్దతు ఉన్న పితాని బాలకృష్ణ ఎటువైపు పయనిస్తారోనని అందరూ ఆతృతతో ఎదురు చూస్తున్నారు.

క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం: వసుంధర

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా క్షయ నివారణ అధికారి డా. ఎన్. వసుంధర, పేర్కొన్నారు. ప్రపంచ టీబీ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం స్థానిక రాజమహేంద్రవరం జిల్లా క్షయ నివారణ కార్యాలయంలో క్షయ నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాను క్షయ రహిత జిల్లాగా చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తామన్నారు. జిల్లాలో 109 పంచాయతీలు టిబి ముక్త పంచాయతీలుగా ఎన్నికవడం పట్ల హర్షం ప్రకటించి, ఇక ముందు కూడా ఇలానే కొనసాగాలని సూచించారు. జిల్లాలో 2023 సంవత్సరంలో 51,668 టిబి కఫం టెస్టులు జరుగగా 2946 కేసులు నమోదు అయ్యినట్టు తెలియచేశారు. మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ బ్యాక్టీరియా వల్ల టి బి వ్యాధి వస్తుందని, ఈ వ్యాధికి సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే ఈ వ్యాధిని నివారించవచ్చునన్నారు. ప్రజలలో ఈ వ్యాది పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. క్షయవ్యాధి పట్ల ఎటువంటి వివక్ష లేకుండా వ్యాది సోకిన చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ చికిత్స అందిస్తుందని పేర్కొన్నారు. డా.. టైగ్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు కాలం తో పాటు మారిన చికిత్స వివరాలు తెలియచేశారు. ఈ సందర్భంగా 12 మంది టిబి రోగులకు డా. టైగ్ పోషకాహార కిట్లను అందచేశారు. ఐ ఎం ఎ సెక్రెటరీ డా. వై.. గురు ప్రసాద్ టిబి వ్యాధిని అంతం చేయాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యమానికి ప్రియదర్శిని కాలేజ్ ఆఫ్ నర్సింగ్ మరియు సాయి కాలేజీ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు మరియు అధ్యాపకులు, ఆరోగ్య సిబ్బంది డిఎన్ఎమ్‌ట డా.పి. శ్రీనివాస్, ఎం ఓ టి సి డా. సౌమ్య, ఎన్ టి ఈ పి స్టాఫ్ ఎం. రాజు, వి.ఆచారి, ఎస్.గంగాధర్, కే. చందన్ కుమార్, ఎల్. సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.. నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు పోస్టర్ కాంపిటీషన్ మరియు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కే. వెంకటేశ్వరరావు, జిల్లా క్షయ నివారణ అధికారి డా.ఎన్. వసుంధర, ఐ ఎం ఎ సెక్రెటరీ డ్యర్. వై.. గురు ప్రసాద్, హార్లిక్స్ మేనేజర్ నిత్య నంద్, ఆల్ ఇండియా టిబి అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ మెంబర్ డా. ఎం ఎ. టైగ్, కోక - కోల అసిస్టెంట్ మేనేజర్ డి.సతీష్ బాబు, పల్మొనాలజిస్ట్ డా.ఎ.మేరీ వసంత తదితరులు పాల్గొన్నారు.

చట్టం పేరుతో హత్యలు

విశాలాంధ్ర - కొవ్వూరు : ల్యాండ్ ట్కెటిలింగ్ పేరుతో జగన్ రెడ్డి మూకుమ్మడి హత్యలు చేస్తున్నాడని కొవ్వూరు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పడి వెంకటేశ్వరరావు మీడియా సమావేశంలో తెలిపారు. జగన్ రెడ్డి చట్టం వల్ల కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో ఒకే కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడమే అందుకు నిదర్శనమన్నారు. ఇంటి యజమాని సుబ్బారావు ఒంటిమిట్ట చెరువులో దూకి ఆత్మ హత్య చేసుకోగా.. ఆయన సతీమణి పద్మావతి, కుమార్తె వినయ ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆస్తి తమ పేరుతో రికార్డుల్లో లేకపోవడంతో ఆ కుటుంబం మొత్తం మూకుమ్మడిగా మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుందన్నారు. రెవెన్యూ అధికారులు మోసం చేశారంటూ సూసైడ్ నోట్ రాశారని, ఏమి చేయలేని స్థితిలో చనిపోతున్నామని వాంగ్మూలం రాసారని పేర్కొన్నారు. ల్యాండ్ ట్కెటిలింగ్ యాక్ట్ తో ప్రజల స్థిరాస్తులను లాగేసుకునేందుకు జగన్ రెడ్డి కుట్ర పన్నారనడానికి ఇంతకన్న సాక్ష్యం ఇంకోటి అవసరం లేదన్నారు. ఇది జగన్ రెడ్డి చట్టం చేసిన హత్యలు కావా..? అని ప్రశ్నించారు. లాండ్ ట్కెట్లింగ్ యాక్టు చాలా ప్రమాధకరమైన చట్టమని, జగన్ రెడ్డి మరలా అధికారంలోకి వస్తే రానున్న రోజుల్లో ఎవరి ఆస్తి ఎవరి చేతిల్లో ఉంటుందో తెలియని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. టూ మాన్ కమిటీ సభ్యులు కంఠమని రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధాని విశాఖను గంజాయి రాజధానిగా తయారు చేశారని, గంజాయి సరఫరాలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూరపనేని చిన్ని, దాయన రామకృష్ణ, మద్దిపాటి సురేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

డ్రగ్స్ కంటైనర్లో వైసీపీ నాయకుల కీలకపాత్ర

విశాలాంధ్ర - కొవ్వూరు: వైజాగ్‌లో సిబిఐ అధికారులు స్వాధీనం చేసుకున్న డ్రగ్ కంటైనర్ వెనుక వైకాపాల నేతల హస్తమున్నదని కొవ్వూరు టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఆదివారం కొవ్వూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో నెం.1 స్థానంలో ఉన్న ఏపీని జగన్ రెడ్డి, గంజాయి, డ్రగ్ రవాణాలో నెం.1 స్థానానికి చేర్చాడన్నారు. విశాఖను స్టేట్ క్యాపిటల్ మారుస్తానని చెప్పి డ్రగ్ క్యాపిటల్ మార్చారని విరుచుకుపడ్డారు. వీరభద్రరావు సోదరుడు కూనం పూర్ణచంద్రరావు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం వైసీపీ సీనియర్ నేత, ఇతనికి విజయసాయిరెడ్డితో సన్నిహిత సంబందాలున్నాయన్నారు. ఈ కంటెయినర్‌లో మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కిలన్ వంటి భయంకర మత్తు పధార్థాలున్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొందని అన్నారు. గతంలో విజయవాడలోని ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో రూ.21 వేల కోట్ల విలువైన హెరాయిన్ దిగుమతిలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారన్నారు. జగన్ రెడ్డి దోపిడీని యువత ప్రశ్నించకుండా, నిలదీయకుండా ఉండడం కోసం మత్తులో దించి, గేమింగ్, క్యాసినోతో జాతిని నిర్వీర్యం చేస్తున్నాడన్నారు. కూనం వీరభద్రరావు కరోనా సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్కి రూ.50 లక్షలు విరాళం ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో టూ మాన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి, కంటమని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్థానికుడ్ని.. గెలిపించండి: దవులూరి

విశాలాంధ్ర - పెద్దాపురం : రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ప్రజా బలం వెన్నుదన్నుగా నిలుస్తుందని వైఎస్సార్ సీపీ పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు కోరారు. విజయ సంకల్పయాత్ర పేరిట ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదివారం మండలంలోని తిరుపతిలో మూడవ రోజు ఇంటింటికి వెళ్ళి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామ ఎంపీటీసీ కుంచే బుచ్చిరాజు, శృంగార వల్లభ స్వామి ఆలయ చైర్మన్ కర్రి జగదీష్, కుంచే అమరావతి, కరెడ్ల వీరాస్వామిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానుద్దేశించి దొరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తెరిగి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ఓటెయ్యాలని ఇంటింటికి వెళ్ళి ఓటర్లును కలుసుకున్నారు. మీలో ఒక్కడిని..స్థానికుడిగా నియోజకవర్గ ప్రజలకు పరిచయస్తుడైన నాకు జగనన్న ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశమిచ్చారు. ప్రతీ ఒక్కరూ నన్ను ఆదరించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని దొరబాబు కోరారు.

వైసీపీలోకి 70 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - రౌతులపూడి : ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు సమక్షంలో పులుగు ఏసుబాబు ఆధ్వర్యంలో రౌతులపూడి మండలం శృంగవరం గ్రామానికి చెందిన 70 కుటుంబాలు వైసీపీ కండువా కప్పుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలకు మరియు వరుపుల సుబ్బారావు నాయకత్వానికి ఆకర్షితులై వైసీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. వరుపుల సుబ్బారావు వీరందరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పిచామవరం రాజవరంలలో వరుపుల సుబ్బారావు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ పోలుపర్తి తాతాజీ, జడ్పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి, రాష్ట్ర వైఎస్సార్ పార్టీ నాయకులు వాసిరెడ్డి జమీలు, రౌతులపూడి ఉపసర్పంచ్ వాసిరెడ్డి భాస్కర బాబు, గుమరేగుల సర్పంచ్ రాపర్తి రామకృష్ణ, సొసైటీ అధ్యక్షులు రత్తల సత్యనారాయణ, డైరెక్టర్ బందారు బైరాగి మండల పార్టీ సభ్యులు సరిపల్లి వెంకటేష్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆనందరావుకు ప్రజలు బ్రహ్మరథం

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం ఉమ్మడి ఎన్డిఏ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆనందరావు సందర్శించి బిజెపి నాయకులను మద్దతు కోరారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు సాదరంగా ఆహ్వానించి దుస్సాలువతో సన్మానించారు. రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో ఎన్డీఏ మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించవలసిందిగా అభ్యర్థించారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి రామస్వామి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్య వరప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు దూరి రాజేష్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు కొండేటి ఈశ్వర్ గౌడ్, బిజెపి అమలాపురం టౌన్ అధ్యక్షులు వెంపరాల భాస్కర్ శాస్త్రి, బిజెపి సీనియర్ నాయకులు ఎర్రమెల్లి పాండురంగారావు, బీజేవైఎం ఆర్టీఐ సెల్ కన్వీనర్ అరిగేల తేజ వెంకటేష్, ఐదవ వార్డ్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వర్ రావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్ రావు, బొర్రా ఈశ్వరరావు, రాయపు రెడ్డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - పెద్దాపురం : క్షయ వ్యాది పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందని పెద్దాపురం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ సూర్యకుమారి, ఎస్టిఎస్ ఎన్వి రమణ అన్నారు. ప్రపంచ క్షయ నివారణా దినోత్సవంలో భాగంగా ఆదివారం టీబీ యూనిట్ ఆధ్వర్యంలో భారీ అవగాహనా ర్యాలీ. మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబీ వ్యాధి పట్ల అవగాహన కల్గి ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరికి వ్యాధి పట్ల అవగాహన కల్గి ఎదుట వారికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆమె జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రామకృష్ణ, ఎల్టి భవానీ, ఐసిటిసి కౌన్సిలర్ శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపు

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో సీతానగరం గ్రామంలో గల ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థులచే నిర్వహించిన ఎన్ఎస్ఎస్ క్యాంపు ఆదివారంతో ముగిసింది అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ సుధామయీ అన్నారు. దీనిలో భాగంగా సింగవరం గ్రామంలో గల నాగరత్నం కాలనీలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు చే ఓటు యొక్క విలువను తెలుపుతూ గ్రామంలో ర్యాలీ చేశారు. అనంతరం గ్రామంలో మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా సుదామయీ మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ క్యంపును ఏడు రోజులు పాటు నిర్వహించి అనేక ప్రజా ఉపయోగకర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది అని అన్నారు. ~దీనికి సహకరించిన అధికారులు, నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ క్యాంపులో పాల్గొన్న వాలంటీర్లకు ప్రశంసా పతంత్రం అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు ఫణీంద్ర , పోసియ్య, సత్యనారాయణ, పోసమ్మ, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రింటింగ్ ప్రెస్లు ఎన్నికల నియమావళి పాటించాలి

విశాలాంధ్ర - అమలాపురం : ఎన్నికల ప్రవర్తనా నియమాళి అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లాలోని వివిధ రకాల ప్రింటింగ్ ప్రెస్లు, ముద్రణ సంస్థలు కరపత్రాలు, పోస్టర్లు, ఇతర మెటీరి యల్ ప్రింటింగ్ విషయంలో నిబంధనలు పాటించాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951లోని 127ఏ ప్రకారం కరపత్రాలు, పోస్టర్లు ముద్రించి నపుడు సంబంధిత పత్రాలపై ప్రింటర్, పబ్లిషర్ పేర్లు, చిరునామా స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. వాటిని ముంద్రించిన మూడు రోజుల్లోపు మూడు కాపీలను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన ప్రింటింగ్ ప్రెస్‌ల యాజమాన్యాలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గెలిచేది కూటమి అభ్యర్థులే: శ్రీనివాస్

విశాలాంధ్ర - జగ్గంపేట : నిత్యం ప్రజల్లో ఉండే వారినే ప్రజలు ఆదరిస్తారని హాలీడే సునీల్‌కు మళ్ళీ సెలవులేనని గెలిచేది కూటమి అభ్యర్థులేనని కాకినాడ పార్లమెంట్ జనసేన అభ్యర్థి తంగేళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజవర్గ టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసేందుకు శ్రీనివాస్ ఆదివారం జగ్గంపేట వచ్చారు. తొలుతగా ఆయన జనసైనికులతో కలిసి గ్రామ దేవత శ్రీ రావులమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. తదుపరి నెహ్రూను నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఉదయ్ మాట్లాడుతూ అధినేత పవన్ ఎంపీ అభ్యర్థిగా నన్ను ఖరారు చేయడంతో పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ అభ్యర్థులను కలుస్తానన్నారు. నెహ్రూ మాట్లాడుతూ తన కుమారుడు నవీన్ పోటీ చేస్తే ఏ విధంగా గెలుపుకు కృషి చేస్తానో అదే తరహాలో ఉదయ్ శ్రీనివాస్ గెలుపునకు కృషి కృషి చేస్తానన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలో నాకున్న పరిచయాలను ఉపయోగించుకుని శ్రీనివాస్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, జనసేన పార్టి నాయకులు దాసరి హరి కిరణ్, జ్యోతుల శ్రీనివాస్, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, జ్యోతుల శ్రీనివాస్, బుధిరెడ్డి శ్రీనివాస్, పాలిశెట్టి సతీష్ ఉలిసే ఐ రాజు, దొడ్డ శ్రీను, మొగిలి గంగాధర్, మరిసే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లేని వాటర్ ప్లాంట్ల పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - రాజానగరం : జిల్లాలో నాణ్యత లేని వాటర్ ప్లాంట్లను మూసి వేయాలని,అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టీయూ)ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించి పత్రిక ప్రకటనను శనివారం విడుదల చేశారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఇంటింటికీ తాగునీరు అమ్మే వ్యాపార వాటర్ ప్లాంట్లు ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్నాయన్నారు. నాణ్యత లేని నీళ్ళు తాగి ప్రజలు అనారోగ్యాలు బారిన పడుతున్నారనీ అవేదన వ్యక్తం చేశారు.సంబంధింత హెల్త్ అండ్ ఫుడ్ సేఫ్టీ శాఖలు పట్టించుకోవడం లేదనీ దుయ్యాబట్టరు.నాణ్యత ప్రమాణాలు పాటించని వాటర్ ప్లాంట్లు వీధికి ఒక్కొక్కోటిగా పుట్టుకొస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే నాణ్యత ప్రమాణాలు లేని వాటర్ ప్లాంట్లు పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

స్వామి వారి సేవలో ఎమ్మెల్యే చిర్ల

విశాలాంధ్ర -రావులపాలెం : రావులపాలెంలో వేంచేసియున్న శ్రీ అలివేలు మంగా పద్మావతీ శ్రీ ఆండాళ్ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగు తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగిన రథోత్సవంలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఎన్నికలపై గ్రామ ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర - గండేపల్లి : కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపిఎస్ ఉత్తర్వులు ప్రకారం, పెద్దాపురం డిఎస్పి కే లతా కుమారి ఆధ్వర్యంలో రాబోవు జనరల్ ఎలక్షన్ దృష్ట్యా గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో జగ్గంపేట సిఐ ఎస్ లక్ష్మణరావు మరియు గండేపల్లి ఎస్సై ఎన్ రామకృష్ణ వారి సిబ్బంది సహాయంతో మల్లేపల్లి గ్రామ యువతకు, మరియు ప్రజానీకానికి రాబోవు ఎలక్షన్ దృష్ట్యా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎటువంటి ఘర్షణలకు పాల్పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ఎలక్షన్ సమయంలో నమోదు కాబడిన కేసులు వారి భవిష్యత్తుపై మరింత ప్రభావం చూపుతాయని జగ్గంపేట సిఐ యువతకు మరియు మల్లేపల్లి గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ప్రచారంలో దూసుకుపోతున్న సత్యప్రభ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ప్రత్తిపాడు నియోజకవర్గ కూటమి ఉమ్మడి అభ్యర్థి వరుపుల సత్యప్రభ ప్రచారంలో అందర్నీ కలుపుకుంటూ దూసుకుపోతున్నారు. మండలంలోని జె అన్నవరం గ్రామంలో ఆదివారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరిట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన సుమారు 30 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలో చేరారు. గ్రామంలో ప్రజలు సత్యప్రభకు స్వాగతం పలకడానికి పోటీ పడుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు పార్టీలకు చెందిన కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. గొల్లపల్లి బుజ్జి, బొరుసు శ్రీనివాస చక్రవర్తి, ఉమ్మిడి వెంకట్రావు, జ్యోతుల పెదబాబు, టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

సమ్మె బాటలో లారీకార్మికులు..?

విశాలాంధ్ర - దేవరపల్లి: సమ్మె బాటలో సింగల్ లారీ కార్మికులు ఒప్పందం కుదిరే వరకు నిరవధిక సమ్మె నిర్వహిస్తామని సింగల్ లారీ కార్మిక సంఘం నేతలు పేర్కొన్నారు. సింగల్ లారీ కార్మిక సంఘం నాయకులు నూతన వేతన ఒప్పందం కోసం పీకేఎస్ ఐఎఫ్టియు ఐఎన్టీయూసీ యజమానులకు నోటీసు ఇచ్చారు. యజమానులతో జరిగిన చర్చలు విఫలం కావడంతో సమ్మె చేస్తున్నట్లకార్మిక సంఘం నేతలు ఎస్కే మస్తాన్ ఆకాశ ఏడుకొండలు వెల్లడించారు.

ఈ సందర్భంగా కార్మికులు దుద్దుకూరు యూనియన్ ఆఫీసు వద్ద వంట వార్పు చేపట్టారు అనంతరం ఆందోళన చేపట్టారు నూతన వేతన ఒప్పందం కుదిరి వరకు సమ్మె చేస్తామని పేర్కొన్నారు ఈ సమావేశంలో కార్మిక సంఘం నేతలు ఎస్కే మస్తాన్ ఆకాశ ఏడుకొండలు కొండయ్య సత్యనారాయణ పి బాజీ షేక్ షఫీ మల్లెపూడి రామకృష్ణ ఉండ్రాజువరపు రాజు సింగల్ లారీ లోడింగ్ కార్మిక నేతలు కల్లేపల్లి కార్తీక్ వెంకటేష్ విజయ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి, సంక్షేమ పాలన టీడీపీ లక్ష్యం: బాలాజీ

విశాలాంధ్ర-ఏలూరు: అభివృద్ధి, సంక్షేమం టీడీపీ లక్ష్యం అని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ పేర్కొన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం స్థానిక మూడవ డివిజన్ లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జాలా బాలాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని మాదకద్రవ్యాలకు చిరునామాగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత భవిత, ప్రజల రక్షణను ప్రశ్నార్థకం చేసేలా రాష్ట్రంలో డ్రగ్స్ కలకలం రేపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి, కల్తీ మద్యం, ఇసుక మాఫియా, భూ ఆక్రమణలుతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రారం భించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. చంద్రబాబు హయాంలో పరిపాలన చూసి ప్రతి ఒక్కరూ గర్వపడే వారన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే రాబోయే ఎన్నికలలో కూటమి అభ్యర్థులను,ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి బడేటి చంటిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

భగత్ సింగ్ పోరాటం అజరామరం...

విశాలాంధ్ర-చింతలపూడి: భారతదేశ స్వతంత్ర పోరాటంలో భగత్ సింగ్ పోరాట చరిత్ర అజరామరమైనదని ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర సమితి సభ్యులు తొర్లపాటి బాబు అన్నారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నుంచి ఫైర్ స్టేషన్ బోసు బొమ్మ సెంటర్ వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటంలో యువతను ముందుండి నడిపించినటువంటి వ్యక్తి సర్దార్ భగత్ సింగ్ అన్నారు. భగత్ సింగ్ వారి కుటుంబం స్వతంత్ర పోరాట చరిత్ర కలిగిన కుటుంబం అన్నారు. బ్రిటిష్ వారిని ఈ దేశం నుంచి తరిమేయాలనే పట్టుదల చిన్నప్పటినుంచి ఉందన్నారు. దేశంలో ఈనాడు జరుగుతున్న పరిణామాలపై మతోన్మాద విధానాలపై యువత పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కాగడాల ప్రదర్శనలో ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు, బొత్స రాజేష్ ,వెలగాడి కళ్యాణ్, బంగారు శ్రీను, ఎన్ వంశీ, టి రాజేష్,బి రఘు ,పండగ శేఖర్, యువజన మాజీ నాయకులు దొంతా కృష్ణ, ఎస్ కే. కాలేషా, కొవ్వూరు కృష్ణ, తాడిగడప మాణిక్యాలరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చేపల్లి శ్రీనివాసరావు, ముఠా కార్మికులు అప్పారావు, వీర్రాజు ,రమేష్, పాల్గొన్నారు.

భగత్ సింగ్ వర్ధంతి

విశాలాంధ్ర-కామవరపుకోట: స్వతంత్ర సమరయోధులు సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 93వ వర్ధంతి కామవరపుకోటలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి ఏఐవైఎఫ్ చింతలపూడి ఏరియా మాజీ అధ్యక్షుడు టీవీఎస్ రాజు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువజన సమాఖ్య నాయకులు శెట్టి నాగ బాలాజీ అధ్యక్షతన జరిగిన భగత్ సింగ్ వర్ధంతి సభలో టీవీఎస్ మాట్లాడుతూ దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని అనేకమంది పోరాటం చేసిన చరిత్ర అందరికీ తెలిసిందేనన్నారు. బ్రిటిష్ పార్లమెంట్ చేసిన భారతీయ వ్యతిరేక చట్టాలకు నిరసనగా సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులతో సహా ఆయన అనుచరులు కొందరు పార్లమెంట్లో ప్రవేశించి కరపత్రాలు పెద్ద చెల్లి పార్లమెంటులో ఒక బాంబులు వేసి వారి పోకుండా అరెస్టు అయ్యారన్నారు. ఎ దేశ స్వతంత్ర పోరాటంలో ఉరితాడును పూలమాలగా స్వీకరించి ప్రాణ త్యాగం చేసిన సర్దార్ భగత్ సింగ్ జీవిత చరిత్రను నేటి పాఠ్యాంశంలో చేర్చాలని టీవీఎస్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సభలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జీ సత్యనారాయణ, చలమాల శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు కోటాటి వెంకటేశ్వరరావు, బివి రాఘవులు, నల్లమోతుల అప్పన్న, యువజన సమాఖ్య నాయకులు నల్లమోతుల శ్రీనివాసరావు, కే మాధవరావు, ఎస్ బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర లింగపాలెం : బాల్య దశలోని అనుభవాలు ప్రతి ఒక్కరికి వారి జీవితాలలో మధురమైనవని పూర్వపు విద్యార్థులు పేర్కొన్నారు. శింగగూడెం ఉన్నత పాఠశాలలో 1987 లో పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఆట పాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగిన ఈ సమ్మేళనం లో పూర్వపు విద్యార్థులంత తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రస్తుతం ఏ రంగాల్లో ఉన్నారో కుటుంబ విశేషాలను వివరించారు. ఆనాడు విద్యాబోధన చేసిన కె అన్నమ్మ, ఆచార్యులు, సీతారామయ్య లతో పాటు ప్రస్తుతం ఈ స్కూల్ లో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న బి.శ్రీధర్, సైన్స్ టీచర్ డి.ప్రభాకర్ లను ఈ బ్యాచ్ లో చదివి ప్రస్తుతం సర్పంచ్ గా ఉన్న తగరం జయరాజు హేమలత దంపతులను ఈ బ్యాచ్ లో దర్శకులుగా పనిచేస్తున్న వి.ఎన్.ఆదిత్య, వాణిజ్య పన్నుల అధికారి టి.వి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు సొంగా సాయిబాబా లను సన్మానించారు. ఈ సమ్మేళనాన్ని ఈ బ్యాచ్ లోని మాడా కాంతారావు, ఘంటా నాగేంద్ర, బోళ్ల శ్రీను తదితరుల నాయకత్వం లో నిర్వహించారు. ఈ సందర్భంగా సహపంక్తి భోజనం చేశారు. సమ్మేళనం లో పాల్గొన్న వారికీ పూర్వపు విద్యార్థుల పేరుతో జ్ఞాపికలను అందించారు.

పోలవరం కూటమి అభ్యర్థిగా సిరి బాలరాజు

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : పోలవరం నియోజకవర్గంలో జనసేన, టిడిపి, బిజెపి కోటమితో కలిసి విజయం సాధించటం ఖాయమని టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి సిరి బాలరాజు అన్నారు. శనివారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదగా బీఫారం అందుకున్నట్లు ఆయన తెలిపారు. పార్టీకి కట్టుబడి ఉండి ప్రజా సమస్యలు పరిష్కారానికి జనసేన పార్టీ తరఫున ఎంతో కృషి చేశానని అన్నారు జనసేన పార్టీ తరఫున నాకు సీటు ఇచ్చినందుకు పవన్ కళ్యాణ్ కి అభినందనలు తెలిపారు .నా గెలుపుకు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరాటం రాంబాబు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, జీలుగుమిల్లి జనసేన మండల పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము పాల్గొన్నారు.

చెక్ పోస్టు వద్ద ముమ్మర తనిఖీలు....

విశాలాంధ్ర భీమడోలు: ఏలూరు ఆర్డీవో,ఉంగుటూరు అసెంబ్లీ నియోజవర్గ రిటర్నింగ్ అధికారి ఎన్ ఎస్ కె ఖజావలి ఆధ్వర్యంలో ఆదివారం భీమడోలు చెక్ పోస్టు వద్ద వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. కార్లు, ద్విచక్ర వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు వాహనాలను ఎలా తనిఖీ చేస్తున్నారో ఆయన పర్యవేక్షించారు.నగదు,బహుమతులు రవాణా తదితర అంశాలపై అణువణువునా తనిఖీలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. సుమారు 100 వివిధ వాహనాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. వాహనదారులందరూ నిబంధనలో పాటించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. డబ్బు నగదు తీసుకెళ్తే సంబంధిత పత్రాలను తమతో ఉంచుకోవాలని పేర్కొన్నారు. వాహనాల తనిఖీల్లో భీమడోలు సిఐ బి.బి.రవికుమార్,ఎస్ ఐ వై.సుధాకర్,తహశీల్దార్ వరహాలయ్య,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందా సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

యువత భవితను చిదిమేస్తున్న డ్రగ్ మాఫియా

విశాలాంధ్ర-నరసాపురం: యువత భవితను జగన్ డ్రగ్ మాఫియా చిదిమేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్య రాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి ఆవేదన చెందారు.నర్సాపురంలో ఆమె నివాసంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో డా. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ టిడిపి హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో మొదటి స్థానంలో ఉన్న ఏపిని జగన్ రెడ్డి గంజాయి, డ్రగ్ రవాణాలో మొదటి స్థానానికి చేర్చారని, విశాఖను రాజధానిగా మారుస్తానని చెప్పి డ్రగ్ రాజధానిగా మార్చారని ఆమె మండి పడ్డారు. గతంలో విజయవాడలోని ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో 21 వేల కోట్ల విలువైన హెరాయిన్ దిగుమతిలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారని ఇప్పుడు ఏకంగా డ్రై ఈ సెట్ తో కలిపి 50 వేల కోట్ల విలువైన 25 వేల కిలోల మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమి న్ , మెస్కిలన్ వంటి భయంకర డ్రగ్స్ ఉన్నాయని సి బి ఐ తన నివేదిక లో పేర్కొందని ఆమె తెలిపారు. నేడు బ్రెజిల్ నుంచి వచ్చి న డ్రగ్ కంటెనయిర్ తో జగన్ అండ్ కో మోసం బట్టబయలయిందని , దీని మీద సమగ్ర విచారణ జరిపించాలని డా. రాజ్యలక్ష్మి డిమాండ్ చేశారు. జిల్లా మహిళా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చల్లా పద్మావతి, బండి స్వర్ణలత, సుంకర రాజకుమారి, కంభాల వెంకట లక్ష్మి పాల్గొన్నారు.

క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు

విశాలాంధ్ర జీలుగుమిల్లి: క్షయ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి సంపూర్ణ చికిత్స చేస్తే పూర్తిగా నయం చేయవచ్చని జీలుగుమిల్లి వైద్యాధికారిణి బి గాయత్రి అన్నారు. ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వారాల మించి దగ్గు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించి తెమడ పరీక్ష ద్వారా నిర్ధారించు కోవాలన్నారు. ఈ పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టనున్నట్లు ఆమె పేర్కొన్నారు. పరీక్షలు నమూనాలు చికిత్స పూర్తిగా ఉచితంగా లభిస్తుందని తెలిపారు.ఎవరికైనా రెండు వారాలు దగ్గు వస్తుంటే పరీక్షించుకోవాలని సూచించారు. పాఠశాల విద్యార్థులకు, డ్వాక్రా సంఘాల గ్రూపులకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి పర్యవేక్షకులు రవిరాజు, మహేష్ సిహెచ్ఓ శ్రీనివాసరాజు, ఫార్మాసిస్టు నాగేశ్వరరావు ,ఎల్ టీ ఎస్ మంగ, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

చిట్టవరంలో రక్తదాన శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-నరసాపురం: రక్తదానం ప్రాణదానంతో సమానమని జనసేన పార్టీ నర్సాపురం నియోజకవర్గ కూటమి అభ్యర్థి బొమ్మిడి నాయకర్ అన్నారు. మార్చి 27న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజుని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని చిట్టవరం గ్రామంలో స్థానిక అంజనాపుత్ర చిరంజీవి పవన్ కళ్యాణ్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రక్తం దొరక్క ఎవరూ చనిపోకూడదు అని మెగాస్టార్ చిరంజీవి పిలుపునందుకుని ఆయన అభిమానులు నిరంతరం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఎందరికో ప్రాణదాతలు అయ్యారన్నారు. హోప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకొల్లుకు చెందిన ఆపద్బంధు బ్లడ్ బ్యాంకు వారు 32 మంది అభిమానుల నుండి రక్తాన్ని సేకరించారు. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారు పంపిన సర్టిఫికెట్లను రక్తదాతలకు అందజేశారు. అనంతరం రామ్ చరణ్ పుట్టినరోజు కేక ను కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కోపల్లి శ్రీనివాస్, చల్లా హేమ, శానం రామకృష్ణ, గ్రంధి శ్రీను, పోలిశెట్టి సత్తిబాబు, గుగ్గిలపు శివరామకృష్ణ, పైడికొండల కృష్ణ, కర్రా శ్రీను, పోలిశెట్టి బాబి, కొప్పిరెడ్డి హరిబాబు, మద్దుల శ్రీనివాస్, నిప్పులేటి రామారావు, గుబ్బల మర్రాజు, కూనపురెడ్డి రామకృష్ణ, దూసనపుడి కోటి తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేయండి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాబోయే ఎన్నికలలో స్వేచ్ఛగా ఓటు వేయాలని సిఐ మధుబాబు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కొయ్యలగూడెం పట్టణంలో పోలవరం సిఐ మధుబాబు, ఎస్ ఐ విష్ణువర్ధన్ల ఆధ్వర్యంలో సిఐఎస్ఎఫ్ బృందాలతో పురవీధులలోను కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మధుబాబు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలని, ఎటువంటి ప్రలోభాలకు, అసాంఘిక కార్యకలాపాలకు,తలొగ్గకుండా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి తమ ఓటును వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. సిఐఎస్ఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ హయాంలో బీసీలకు అన్యాయం

విశాలాంధ్ర - కామవరపుకోట : తెలుగుదేశం పార్టీలో బీసీలకు అన్యాయం జరిగిందని ఏలూరు పార్లమెంటు అభ్యర్థిగా టికెట్ ఆశించిన గోరుముచ్చు గోపాల్ యాదవ్ అన్నారు. ఆదివారం కంతము నేను వారి గూడెం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. యనమల రామకృష్ణ బంధువులకు ఏలూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ నుంచి టిక్కెట్ ఎలా ఇస్తారని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డానని తనకు టిక్కెట్టు రాకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో తన కార్యాచరణ తెలుపుతానని అన్నారు.

కంపసాటివారి నిశ్చయ తాంబూలాలు



విశాలాంధ్ర చాట్రాయి: తెదేపా బీసీ సెల్ చాట్రాయి మండల మాజీ అధ్యక్షులు కంపసాటి చెన్నారావు కుమారుడు శివనాగరాజు నాగ శ్రావణీల నిశ్చయ తాంబూలాలకు నూజివీడు ఏఎంసి మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల కేంద్రమయిన చాట్రాయి గ్రామానికి చెందిన తెదేపా బీసీ సెల్ మండల మాజీ అధ్యక్షులు కంపసాటి చెన్నారావు కుమారుడు శివ నాగరాజు నాగశ్రావణిలకు సోమవారం గ్రామంలో సాంప్రదాయ బద్ధంగా నిశ్చయ తాంబూలాల వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నూజివీడు ఏఎంసి మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు తెదేపా జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాస రావు, సీనియర్ నాయకులు పుచ్చకాయ నోబుల్ రెడ్డి, తెదేపా చాట్రాయి మండల అధ్యక్షురాలు బొట్టు వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పలగాని దుర్గారావు, బిసి సెల్ నాయకులు పలగానిలక్ష్మినారాయణ, మాజీ ఎంపీపీ కందుల కృష్ణ, పార్టీ మండల మాజీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, మండల నాయకులు బొట్టు లక్ష్మణరావు, పరసా శ్రీనివాసరావు, చాట్రాయి వర్తక సంఘం నాయకులు వీసం నరసింహారావు, చాట్రాయి మాజీ ఉపసర్పంచ్ కే కొండలరావు, టిడిపి సీనియర్ నాయకులు గోగుల శ్రీమన్నారాయణ, తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

పోలవరం కూటమి అభ్యర్థి బాలరాజు పూజలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు ఐ ఎస్ జగన్నాధపురం గ్రామంలో కొండపై వెలసిన లక్ష్మీ నరసింహా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు రాక్షస పరిపాల నుంచి విముక్తి పొందాలని తెలిపారు. పోలవరం నియోజక వర్గంలో జనసేన పార్టీ తరఫు నుండి తాను పోటీ చేస్తున్నానని నియోజకవర్గంలో ప్రతి ఒక్క ఓటరు తనకు ఓటు వేసి గెలిపించాలని బాలరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, కొయ్యలగూడెం మండల పార్టీ అధ్యక్షులు తోట వీర వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి విస్మరిస్తే చర్యలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో ఎన్నికల కోడ్ , ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నదని రాజమండ్రీ రూరల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి / జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏదైనా ప్రచార కార్యక్రమం గాని, రోడ్డు షో లు కానీ, ర్యాలీలు కానీ, మీటింగులు కానీ, సభలు కానీ నిర్వహించుకోవాలన్నా లేదా మైక్ లో ప్రచారం చేసుకోవాలన్న వాటి కోసం 48 గంటల ముందు గా ముందస్తుగా అనుమతి తీసుకోవాలని ఆర్వో ఎన్. తేజ్ భరత్ స్పష్టం చేశారు. అందుకోసం సువిధా యాప్ లో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, సంభందిత పత్రాలు ఆర్వో కార్యాలయంలో అందచేయాలి అని పేర్కొన్నారు. సమావేశాలు / ఊరేగింపులలో ఎంతమంది పాల్గొంటారు ఎన్ని వాహనాలు ఉపయోగిస్తారో తెలియ జేస్తూ ఆయా, . వాహనాల నెంబర్లు అందజేయాల్సి ఉంటుందన్నారు. సందేహాలు నివృత్తి చేసేందుకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మరియు తహశీల్దార్, రాజమహేంద్రవరం రూరల్ 9849903860 , అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మరియు తహశీల్దార్, కడియం 9849903901 లను స ఊరేగింపులో పాల్గొనే వాహనాల రికార్డులే మరియు డ్రైవర్ల లైసెన్స్ వివరాలు కూడా దరఖాస్తుతోపాటు రిటర్నింగ్ అధికారి వారికి అందజేయాలన్నారు.

మా మాటే శాసనం..

విశాలాంధ్ర-కొవ్వూరు: సెగ్రటీ.. దీన్నిబట్టి నీకు నీతి ఏం అర్థమైంది.. అంటాడు ఓ సినిమాలో రావు గోపాలరావు.. ఇదే డైలాగు కొవ్వూరు నియోజకవర్గంలో వివిధ పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులకు వర్తిస్తుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.. మరి వివరాలకు వెళ్దామా.. కొవ్వూరు నియోజకవర్గం 2009లో ఎస్సీ కి రిజర్వ్ అయినప్పటి నుంచి నియోజకవర్గం వర్గానికి చెందిన కొందరు పెద్దలు తాము అనుకున్న వారికే టికెట్లు ఇప్పిస్తూ వస్తున్నారు. టికెట్లు ఇప్పించడమే కాదు వారి గెలుపును కూడా తమ భుజాలపై వేసుకుంటున్నారు. ఇక్కడ వరకు బాగానే ఉంది.. మరి ఎక్కడ తేడా వస్తుందో తెలియదు కనీ రెండు పార్టీల నుంచి కొత్త అభ్యర్థులు పుట్టుకొస్తున్నారు. అనంతరం పరిస్థితులు బాగా ఉంటే పర్వాలేదు కానీ ఏమాత్రం తేడా వచ్చినా కొవ్వూరు నియోజకవర్గానికి కొత్త అభ్యర్థి రావటం పోటీలో నిలబడటం షరా మామూలుగా తయారైంది. వైకాపా టిడిపి పార్టీల నుంచి ముఖ్యంగా ఈ పరిస్థితి నెలకొంది. పేర్లు ఎందుకులే కానీ రెండు పార్టీల్లోని ఇదే పరిస్థితి ఉంది. దాని పర్యవసానమే ఈ ఎన్నికలలో గోపాలపురం నుంచి రెండు పార్టీలు చెందిన అభ్యర్థులు కొవ్వూరుకు దిగుమతి అయ్యారు. ఇప్పటికే అర్థమై ఉంటుంది కదూ.. కొవ్వూరులో ఏం జరుగుతుందో.. ప్రస్తుతం బరిలో ఉన్న అభ్యర్థులు ఇదే విషయాన్ని గమనిస్తే మరోసారి పోటీలో ఉండే అవకాశం కనిపిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక బహితవ్యం ఆయా అభ్యర్థుల చేతుల్లోనే ఉందని ఓటర్లు చెప్పుకుంటున్నారు.

ఘనంగా నూకాలమ్మ పూల గరగ ఉత్సవం

విశాలాంధ్ర - పెద్దాపురం : కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన పెద్దాపురం మండలం కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి ఆలయ జాతర మహోత్సవాల్లో భాగంగా ఆదివారం పూల గరగ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి టీవీ సూర్యనారాయణ, ఆలయ చైర్మన్ గవరసాని వీరాస్వామి, ఆలయ కమిటీ పర్యవేక్షణలో గరగలను ఆలయం నుంచి బయటకు తీసుకువచ్చి గ్రామంలో ఊరేగించారు. ఆలయంలో అమ్మవారి పూల గరగను భక్తులతో కలిసి బయటలకు తీసుకువచ్చి ఆలయ ముఖద్వారం వద్ద గరగలను ఆడించారు. భక్తులు అత్యంత భక్తి శ్రదలతో గరగలపై కొత్త చీరలను పాన్పుగా వేసి ఆ చీరను ధరిస్తే శుభకరంగా భావిస్తుంటారు. దీంతో గ్రామంలో వీధివీధినా, గడపగడపకు అమ్మవారి గరగను ఊరేగించడంతో భక్తులంతా అత్యంత భక్తి శ్రద్దలతో గరగ ఉత్సవంలో పూజలు నిర్వహించారు. ఎన్నికల నిబంధనల నేపథ్యంలో ఉత్సవం ప్రారంభం అనంతరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మకాయల చిన రాజప్పలు తమ క్యాడర్తో కలిసి విడివిడిగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గరగల నృత్యంతో భక్తులు గ్రామంలో వీధివీధిన నాట్యమాడుతూ అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. పూల గరగ ఉత్సవంలో జడ్పీటీసీ గవరసాని సూరిబాబు, సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ జోకా నానాజీ, ఎంపీటీసీ జాగు వీరభద్రరావు, లక్కాకుల నానాజీ, గవరసాని రాజశేఖర్తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో జోరుగా మాస్ కాపీయింగ్

విశాలాంధ్ర - కాట్రేనికోన : ఉన్నత పాఠశాలందు పదవ తరగతి ఫలితాలలో అధిక ఉత్తీర్ణతా శాతం సాధించేందుకు ఉపాధ్యాయులే అడ్డదారులు తొక్కుతున్నారు. దీనికి విద్యాశాఖ అధికారులు అండదండలు ఉండటం వల్లే మాస్ కాపీలు జరుగుతున్నాయి అనటానికి నిదర్శనం. కాట్రేనికోన మండలంలోని కాట్రేనికోన, చెయ్యేరు, కంది కుప్ప పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో జోరుగా మాస్ కాపీయింగ్ జరుగుతోంది. సిఎస్లు, ఇన్విజిలేటర్స్ సహాయంతోనే కాపీలు వ్రాయిస్తున్నట్లు తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. ప్రతిభగల విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని వారు ఆవేదన చెందుతున్నారు. విద్యలో వెనుకబడి చదువు లేకపోయిన వారి సైతం పైరవీలతో కాఫీలు వ్రాసి పరీక్షల్లో 10 బై 10 శాతం మార్కులు పొందుతున్నారు. కష్టపడి చదివిన వారికి పాస్ మార్కులు వచ్చి నష్టపోతున్నారు. విద్యాధికారులు స్క్వాడ్లు కూడా ముందుగానే సమాచారం ఇచ్చి పదవ తరగతి పరీక్ష కేంద్రాలకు వస్తున్నారని తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. స్క్వాడ్ అధికారులు వచ్చేసరికి పరీక్ష రూముల్లో స్లిప్పులను గప్చిప్ చేసి దూరంగా పడేస్తున్నారు. ఇన్విజిలేటర్లు సహాయంతోనే పరీక్షల్లో అక్రమ కాపీలు రాస్తున్నట్లు తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు నిషేధం ఉన్న ప్రశ్నాపత్రం ఇచ్చిన నిమిషాల్లోనే వాట్సాప్ ద్వారా బయటికి వచ్చేస్తున్నాయి. పాఠశాలలు బయట వేచి ఉన్న కొందరు పుస్తకాల్లో జవాబు స్లిప్పులు తయారు చేసి వాటర్ బాయ్లు, స్వీపర్ల, సహాయకులు ద్వారా పరీక్ష కేంద్రాల రూముల్లోకి పంపిస్తున్నారు. ఈ తంతు ప్రతి యేటా జరుగుతూనే ఉంది. చర్యలు నామ మాత్రంగానే ఉంటున్నాయని వాపోతున్నారు. ఇకనైనా విద్యాశాఖ అధికారులు కాఫీలు నిరోధానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎన్నికల బాండ్ల వ్యవహారం ప్రజల దృష్టి మరల్చడానికే: సురేష్‌బాబు



విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఎన్నికల బాండ్ల వ్యవహారం రాజ్యంగా విరుద్ధమని సుప్రీంకోర్టు తప్పు పట్టింది. ఇది ప్రోకో అని తెలుస్తుంది ఇది సమాచార హక్కు ఆర్టికల్ 19(1)ఏ విరుద్ధమని తేల్చింది ఈ బాండ్ల ద్వారా సుమారు 12 వేల కోట్లు వివిధ రకాలైన కార్పొరేట్ కంపెనీలు కొనుగోలు చేశాయి నిజానికి కార్పొరేట్ కంపెనీలు అనే వాటికి వచ్చిన లాభాల్లో 7.5% మాత్రమే రాజకీయ పార్టీలకు విరాళంగా ఇవ్వవచ్చు. అయితే ఇక్కడ జరిగిందేమిటంటే పది కోట్లు పెట్టుబడి పెట్టిన కంపెనీలు కూడా 100 కోట్లు విరాళా రూపంలో ఎలక్టోల్ బాండ్లు కొన్నాయి. వీటిలో ముఖ్యంగా ఫ్యూచర్ గేమింగ్ అనే కంపెనీ మాత్రం 13 86 వేల కోట్లకు ఈ బాండ్లను కొన్నది .దీని అధినేత సాంటీయాగో మార్టిన్ ఇతను తమిళనాడు కోయంబత్తూరు చెందిన ఒక లాటరీ కంపెనీ యజమాని. ఇతను ఒక్కడే కంపెనీ తరఫున 13 68 కోట్లు ఎలక్టోల్ బాండ్లు కొన్నాడు. తర్వాత హైదరాబాద్కు చెందిన మెగా ఇంజనీరింగ్ సంస్థ 966 కోట్లు కొన్నారు. దీని తర్వాత ముంబైకి చెందిన లాజిస్టిక్ కంపెనీ క్విక్ సప్లై చైన్ ఏకంగా 410 కోట్లు రాజకీయ పార్టీలకు విరాళంగా ఇచ్చింది. 2000 సంవత్సరంలో 130 కోట్ల మూలధనంతో ఏర్పాటు చేసిన ఈ సంస్థ 2021 23 వ సంవత్సరంలో 21 కోట్ల ఆదాయం వస్తే అదే సంవత్సరం ఈ సంస్థ ఏకంగా 360 కోట్ల రాజకీయ పార్టీలకు విరాళంగా ఇచ్చింది. వివిధ కార్పొరేట్ కంపెనీల నుండి వివిధ పార్టీలకు చెందిన విరాళాలు భారతీయ జనతా పార్టీకి 69 86.5 కోట్లు తృణమల్ కాంగ్రెస్ పార్టీకి రూ.13 97 కోట్లు కాంగ్రెస్ పార్టీకి రూ.13 34 కోట్లు ఏపీలో వైసిపి పార్టీకి రూ.442.8 కోట్లు టిడిపికి రూ.181.3 కోట్లు అందాయి. ఏది ఏమైనప్పటికీ బిజెపి నీతి నిజాయితీతో ఎన్నికల్లో గెలవాలని కానీ ఇలాంటి కుట్రలు కుతంత్రాలు చేయకూడదని కాంగ్రెస్ పార్టీ ఈతవుపలికింది కాబట్టి ఫ్రిజ్ చేసిన కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ ఖాతాలను వెంటనే రిలీజ్ చేయాలని సురేష్ బాబు ఓ ప్రకటన తెలిపారు.

కళ్యాణోత్సవాలకు ముహూర్తపు రాట పాతిన చైర్మన్

విశాలాంధ్ర - అమలాపురం : పెళ్లిళ్ల వెంకన్నగా ఖ్యాతికెక్కిన అమలాపురం శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు వచ్చేనెల 15 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం ఆలయం వద్ద ముహూర్తపు రాట వేయడం జరిగింది. ఏప్రిల్ నెల 15వ తేదీన స్వామివారిని పెళ్లి కుమారుడిని చేయడంతో మొదలయ్యే కళ్యాణ మహోత్సవాల క్రతువు ఏప్రిల్ 25న శ్రీ తెప్పోత్సవం వరకూ 11 రోజులపాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ చైర్పెర్సన్ దూడల విరీతదేవి ఫణి తెలిపారు. పాలకవర్గం ఈ ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓడి సాయిబాబు, ధర్మకర్తల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారపు ర్యాలీలు

విశాలాంధ్ర - సామర్లకోట : దావీదు కుమారునికి జయము... ప్రభువు పేరిట వచ్చువాడు స్తుతించబడును గాక అంటూ క్రైస్తవ ప్రజలు హుషారుగా మట్టలతో ర్యాలీలు నిర్వహించారు. యేసుక్రీస్తు సిలువకు అప్పగింప బడేందుకు ముందు ఆదివారం యెరూషలేముకు జయ ప్రవేశం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ మట్టల ఆదివారపు ర్యాలీలను అన్ని చర్చిలకు చెందిన చిన్నారులు, పెద్దలు ఈ కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. ఈత మట్టాలను పువ్వులతో అలంకరించి నేలపై వస్త్రాలు పరచి వాటిపై నడుస్తూ దేవునికి స్తుతులు చెల్లిస్తూ ర్యాలీలు చేపట్టారు.

పురవీధుల్లో మట్టలతో ఉరేగింపు

విశాలాంధ్ర - రావులపాలెం : యేరుషలేము వీధుల్లో యేసుక్రీస్తు ప్రయాణం చేసిన సందర్భంగా గుడ్ ఫ్రైడే ముందు వచ్చే ఆదివారాన్ని మట్టల ఆదివారంగా పిలుస్తారని రావులపాలెం బేతేస్థ ప్రార్ధన మందిర దైవజనురాలు ఎన్ మేరీ ప్రియ, పాస్టర్ ఎన్ రక్షణ్ రాజా అన్నారు. బేతేస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ప్రధాన రహదారులు వెంబడి మట్టలు పట్టుకుని, దావీదు కుమారునికి జయము..జయము ప్రభు పేరట వచ్చువాడునే స్తుతింపబడునుగాక అంటూ నినాదాలు తీస్తూ సంఘ విశ్వాసులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మట్టల ఆదివారం పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బలియాగము కొరకు బలిపశువును ఊరేగించి బలిపీఠం వద్దకు తీసుకెళ్లనట్లు, యెరూషలేము వీధుల్లో యేసు ప్రభువు ఊరేగింపుగా ప్రయాణం చేసిన రోజునే మట్టల ఆదివారంగా జరుపుకోవడం జరుగుతుందని రక్షణ్ రాజా అన్నారు.

పేదలపై ఓ దళారీ దౌర్జన్యం

విశాలాంధ్ర - గండేపల్లి : సూరంపాలెం రామేశ్వరం పేట మెట్ట పైన నిర్మించుకున్న గృహాలకు కరెంటు మీటర్లు కావాలంటే అధిక మొత్తంలో డబ్బు కట్టాలని గ్రామానికి చెందిన ఒక దళారి డిమాండ్ చేస్తూ అప్పుడే పంచాయతీ తీర్మానం వస్తుంది అంటూ అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారని గ్రామస్తులు బొట్ల ఆంజనేయులు, వెలుగుబంటి రామలక్ష్మి, నాగదేవర వెంకటలక్ష్మి, అడపా శ్రీనివాస్, అద్దాల వెంకటేశ్వరరావు, అడపా శ్రీనివాస్లు శనివారం స్థానిక విలేకరులతో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఆవేదన వ్యక్తం చేశారు. బోట్ల ఆంజనేయులు అనే ఆసామిని మూడు ఎకరాలు భూమికి 30 లక్షల కట్టాలని డిమాండ్ చేశారని తెలిపారు. అయితే బత్తుల శ్రీనివాస్ వద్ద 50,000, అద్దాల వీర వెంకట సత్య శివకుమార్ దగ్గర 90000, అడపా శ్రీనివాస్ దగ్గర 70000 ఆ దళారీ డబ్బులు వసూలు చేసినట్టు వాపోయారు. అయితే ఇందులో కొంతమంది ఇతర గ్రామాల నుంచి వచ్చి ఇక్కడ స్థలాలు కొని ఇళ్లను నిర్మించుకుని వాటికి కరెంటు మీటర్ల కోసం డబ్బులు ఇచ్చినట్లయితే పంచాయతీ తీర్మానం వస్తుందని అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారన్నారు. ఈ సందర్భంగా బొట్ల ఆంజనేయులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం వారు తనకు మూడు ఎకరాల పొలాన్ని ఇచ్చిందని అయితే ఇప్పుడు ఆ పొలాన్ని తన కుటుంబ సభ్యులకు ఇందులో ఇల్లు నిర్మించుకునేందుకు పనులు చేసుకుంటుంటే ఆ దళారీలు వచ్చి అడ్డుపెడుతున్నారని తమకు ప్రభుత్వపరంగా అన్ని దస్తావేజులు ఉండగా బెదిరించి డబ్బులు గుంజేందుకు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు, గతంలో ఈ సమస్యను స్థానిక ఆర్డిఓ వద్దకు కలెక్టర్ వద్దకు తీసుకు వెళ్ళటం జరిగిందన్నారు. అనంతరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుంచె చినబాబు మాట్లాడుతూ తను రెండు దఫాలుగా సర్పంచ్ మరియు ఎంపీటీసీ సభ్యులుగా గ్రామానికి ఎంతో సేవ చేసామని ఎప్పుడు ఇటువంటి దుస్థితి రాలేదని, గ్రామానికి చెందిన కొంతమంది ఈ మధ్యకాలంలో పంచాయితీ మాదేనంటూ గ్రామంలో అనేక అరాచకాలకు పాల్పడుతున్నారని, ఈ దళారీలో పంచాయతీలో మెంబరుగా కూడా పోటీలో నెగ్గలేకపోయారని, ఈరోజు వాళ్లు గ్రామంలో ఎన్నో అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

నిర్మలగిరి మేరీమాత ఉత్సవాలు

విశాలాంధ్ర - దేవరపల్లి: దేవరపల్లి మండలం గౌరీపట్నం నిర్మలగిరి మేరీమాత ఉత్సవాలు మూడవరోజు ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు మేరీ మాతను సందర్శించుకున్నారు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు మెట్ల మార్గం ద్వారా ప్రధాన ఆలయానికి చేరుకున్నాం కొంతమంది భక్తులు ముడుపులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా మేరీ మాత స్వరూపం వద్ద భక్తులు కొబ్బరికాయలు కొట్టి కొవ్వొత్తులు వెలిగించారు భక్తులు తలనీలాలు సమర్పించారు ఈ సందర్భంగా నిర్మలగిరి మేరీమాత క్షేత్రం డైరెక్టర్ ఫాదర్ జాను పీటర్ భక్తులను ఆశీర్వదించారు ఆదివారం దీవిబల్లి పూజ పవిత్రాత్మ స్వస్థత ప్రార్థనలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు

ఆలయ విగ్రహ ప్రతిష్ఠ



విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం ఎర్నగూడెం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం విగ్రహ ప్రతిష్ట లో భాగంగా ఆదివారనాడు మహా శాంతి హోమం అది వాసాంగ్ హోమం పాయస హోమం ఘనంగా నిర్వహించారు ఉదయం విశ్వక్సేన పుణ్యాహవాచనం అగ్ని ప్రణయాసం కుంభార్చన తదితర కార్యక్రమాలు జరిగాయి ఈ సందర్భంగా 108 మంది దంపతులు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ నిర్మాణకర్త శ్రీకాకుళపు వెంకట నరసింహారావు సుశీల దంపతుల కుమారుడు శ్రీకాకుళం కాశీ విశ్వనాథం రోహిణి దంపతులు ప్రధాన పూజ కార్యక్రమాలు నిర్వహించారు విగ్రహ ప్రతిష్ట నిర్వాహకుడు రావిపాటి వరప్రసాద్ సంతాన వెంకటేశ్వరుని ఆలయ నిర్మాణకర్త శ్రీకాకుళపు కాశీ విశ్వనాథం భక్తుల సమూహంతో విగ్రహాలను దర్బాలయంలోని చేర్చారు ఎంతో కన్నులు ముందుగా ఈ కార్యక్రమం కొనసాగింది సాయంత్రం గ్రామోత్సవం మహా శాంతి కుంభాభిషేకం తదితర కార్యక్రమాలు జరిగాయి ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్త శ్రీకాకుళపు కాశీ విశ్వనాథం రోహిణి దంపతులు శ్రీకాకుళపు నాగయ్య గుప్త శ్రీకాకుళపు కాశీ కృష్ణ దంపతులు స్థానిక ప్రముఖులు బల్ల సూర్యచక్రం నరహరిశెట్టి సుధాకర్ పోతుల బలరామకృష్ణ పుట్ట వీరాస్వామి పోతుల కనకరాజు తీగల బలరామయ్య సుతాపల్లి బాబి తీగల శ్రీనివాస్ నూలి వెంకట్రావు నూలి శ్రీనివాస్ ఎర్నగూడెం దేవరపల్లి కృష్ణపాలెం రామన్నపాలెం త్యాజంపూడి సంగాయిగూడెం గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.